
నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 17 మార్చి 2025 | పేజీలు 8

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు కాకాణి ఘన నివాళి


లోపల పేజీలో

## వైభవంగా శ్రీ వామన త్రివిక్రమ
# స్వామివారికి పూజా హెూమాలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :**

శ్రీ తల్పగిరి రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నగరంలోని పద్మశాలి యువర్స్ కాలనీ సెంటర్ లక్ష్మీపురంలో ప్రతిష్టించిన దశావతారాలలో ఐదవ అవతారమైన శ్రీ వామన త్రివిక్రమ స్వామివారి పూజ, హెూమ కార్యక్రమాలు వైభవంగా శ్రీ రంగనాద స్వామి అన్నదాన సమాజ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పూజా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత పద్మశాలి సంఘం నెల్లూరు జిల్లా కుల బాంధవులతోపాటు ప్రముఖులైన జింక ఉదయభాస్కర్, మాడా విజయ్‌కుమార్, మాజీ శాసనమండలి సభ్యులు బూదాటి రాదయ్య, అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ, గౌరవాధ్యక్షులు నందం అశ్వద్ధామ -మిగతా 2లో

- 174 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు
- పరీక్షకు 33,434 మంది విద్యార్థులు హాజరు
- 1968 మంది ఇన్విజిలేటర్లు


పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు (ఫైల్)

# నేటి నుంచి.. పది పరీక్షలు ప్రారంభం

**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :**

టెన్త్ పరీక్షలు సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ జిల్లా ఉన్నతాధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. జిల్లా మొత్తం మీద 174 పరీక్ష కేంద్రాలను కేటాయించారు. ఈ సెంటర్లలో మొత్తం 33,434 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. ఇదిలా ఉండగా 1968 మంది ఇన్విజిలెటర్లను పరీక్షల నిర్వహణకు నియమించారు. 174 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను, 24 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లు, 9 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షంచనున్నాయి. గతంలో జరిగిన పరీక్షల విషయాన్నీ గమనించిన విద్యాశాఖ అధికారులు కొన్ని పరీక్షా కేంద్రాలను సమస్యాత్మక, మరో 7 పరీక్ష కేంద్రాలను అత్యంత సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. ఆయా పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు నడుమ పరీక్షలను నిర్వహించనున్నారు. నేటి నుంచి ప్రారంభమయ్యే ఈ పరీక్షలు ఈనెల 31వ తేదీ వరకు జరుగనున్నాయి. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. విద్యాశాఖ అధికారులు పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

ఏమైనా నేటి నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభమవుతుండటంతో జిల్లా అధికార గణం, పోలీస్ శాఖ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నారు.



## భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కృషి చేసిన
# మహనీయుడు అమరజీవి

- పొట్టిశ్రీరాములును స్ఫూర్తిగా తీసుకోవాలి
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కృషి చేసిన వ్యక్తి అమరజీవి పొట్టిశ్రీరాములు అని, అలాంటి మహనీయుని జయంతి కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. కందుకూరు పట్టణంలోని వెంకటనారాయణ బజార్ వద్ద ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. కార్యక్రమానికి ముందుగా ఇంటూరు నాగేశ్వరరావు అమరజీవి కాంస్య విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తెలుగు వారి కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని అమరజీవి పొట్టి శ్రీరాములు 56 రోజులు నిరాహారదీక్ష చేసి తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసిన మహనీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. అమరజీవి వర్ధంతి, జయంతి కార్యక్రమాన్ని అధికారకంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. పట్టణంలోని ఆర్యవైశ్యులకు ఏ అవసరం వచ్చినా.. తాను అండగా ఉంటానన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతులు మీదుగా అల్పాహారం పంపిణీ చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం ఏర్పాటుకు, విగ్రహం వద్ద ఫ్లాష్ లైట్ ఏర్పాటు చేసినందుకు, బ్యాంకుబజార్ వాసుల కోరిక మేరకు అడిగిన వెంటనే -మిగతా 2లో





# పది విద్యార్థులకు ఆల్ ది బెస్ట్..

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి రాయబోతున్న జిల్లా, కోవూరు నియోజకవర్గ విద్యార్థులందరికీ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులందరూ మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా.. ప్రశాంతంగా ఉండి విజయవంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకుని సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కోరారు.

# నేటి నుంచి పది పరీక్షలు

**జిల్లాలో పది పరీక్షలు సోమవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆ పరీక్షలు 31వ తేదీ వరకు కొనసాగనున్నా యి. విద్యార్థులకు 10వ తరగతి పరీక్ష ఎంత అమూల్యమైందో ప్రస్తుత సమాజంలో కీలకంగా మారనుంది. పదవ తరగతిలో మార్కులను బట్టి వారి భవిష్యత్తు కూడా ఉంటుందనేది విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు చెప్పే నానుడి. అందువలన విద్యార్థులు ఇప్పటికే అన్ని సబ్జెక్టులో తిరగేశారు. ఇక పరీక్షల్లో వచ్చే ప్రశ్న పత్రాలను బట్టి వారి వారి భవిష్యత్తు తేలనుంది. ఇకపోతే ఆయా పరీక్షా కేంద్రాల్లో విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు కూడా పూర్తి చేసేశారు. - వివరాల్లోకెళ్తే..**



*మర్రిపాడు, మేజర్‌న్యూస్ :*

జిల్లావ్యాప్తంగా 33,434 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయనున్నారు. అందుకు సంబంధించి 174 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష రాసే విద్యార్థుల్లో 16,250 మంది బాలుర్లు, 17,184 మంది బాలికలు పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు 174 మంది చీఫ్ సూపరిటెండెంట్లు, 174 మంది డిపార్ట్మెం టల్ ఆఫీసర్లు, 1968 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. అలాగే 24 మంది సిట్టింగ్ స్క్వాడ్స్ 9 మంది ఫ్లయింగ్ స్క్వాడ్‌తో పాటు ఉన్న తాధికారుల ఆకస్మిక తనిఖీలు ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు తెలుపుతున్నారు. ప్రశ్నాపత్రాలను 15 రూట్స్ ద్వారా 48 స్టోరేజ్ పాయింట్లలో భద్రపరచి ఉంచారు. గ్రామీణ ప్రాంత విద్యా ర్థులు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు.


**జంబ్లింగ్ విధానంలో పరీక్షలు :**

ఈ పది పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12. 45 గంటల వరకు జంబ్లింగ్ విధానంలో పరీక్షలు జరుగుతాయి. పరీక్ష సమయానికి అరగంట ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరు కోవాల్సి ఉంటుంది. ప్రతి విద్యార్థి వెంచిపై కూర్చునే పరీక్షలు రాసేలా అవసరమైతే బెంచీల ను ఇతర పాఠశాల నుంచి తెప్పించేలా అధికా రులు ఏర్పాట్లను పూర్తి చేశారు. పరీక్ష సమయంలో విద్యుత్ సౌకర్యం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. జిల్లాలోని 174 పరీక్ష కేంద్రాల్లో జరిగే ఈ పదవ తరగతి పరీక్షల మూడు విభాగాలుగా విభజించినట్లు విద్యాశాఖ అధికారులు తెలుపుతున్నారు. ఏ కేటగిరిలో 95 బి కేటగిరిలో 55, సి కేటగిరిలో 24 సెంటర్లు ఉంటాయి. సి సెంటర్లో మాత్రం 24 మంది కస్టోడియన్లను నియమించినట్లు తెలుస్తోంది. మీరు పరీక్ష సమయానికి ప్రశ్నాపత్రాలు ఆయా కేంద్రాలకు చేరుకునేలా చేస్తారు.

**16 సమస్యాత్మక పరీక్షా కేంద్రాలు :**

జిల్లాలో 16 సమస్యాత్మక కేంద్రాలను, వాటిలో ఏడు అతి సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించినట్లు అధికారులు తెలుపుతున్నారు. ఈ కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఆ కేంద్రాల వద్ద సిట్టింగ్ స్క్వాడ్లు ఉంటాయి. సమస్యల పరిష్కారానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు సమస్యలను టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయవచ్చు.

## వైభవంగా శ్రీ వామన త్రివిక్రమ స్వామివారికి పూజ హోమాలు



(మొదటి పేజీ తరువాయి)

అఖిల భారత పద్మశాలి సంఘం కేంద్ర కమిటీ సభ్యులు రామనాథం రాజశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోమగోపాల్, అన్నదానం సమాజం ట్రస్ట్ అధ్యక్షులు జానపాటి రామసుబ్బయ్య, కార్యవర్గ సభ్యులు అవ్వరు వెంకట శేషయ్య, జంధ్యం వెంకట సురేంద్ర, తుమ్మలపల్లి మహిధర్, మునగాల వీరరాఘవులు, వార్ల వెంకటేశ్వర్లులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ముఖ్యులకు నిర్వాహకులు శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## రంగనాథస్వామి అన్నదాన సమాజ ట్రస్ట్ వారిచే వేలాది భక్తులకు అన్నదాన వితరణ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రంగనాథస్వామి అన్నదాన సమాజ ట్రస్ట్ వారిచే అన్నదాన వితరణ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఆర్వో ఉదయ భాస్కర్, శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రథోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ రంగనాథస్వామి అన్నదాన సమాజం ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా వేలాది భక్తులకు అన్నదాన వితరణలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఆర్ఓ జింక ఉదయ భాస్కర్, ఏసీబీ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాద విజయ్ కుమార్, శాసనమండలి మాజీ సభ్యులు బూదాటి రాదయ్య చేతుల మీదుగా అన్నదాన వితరణను ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన వితరణ కార్యక్రమాన్ని డీఆర్ఓ ఉదయ భాస్కర్ చేతుల మీదుగా భక్తులకు అందజేశారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా నగరంతోపాటు జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు వేలాది మందికి అన్నదాన వితరణ గావించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ, గౌరవ అధ్యక్షులు నందం అశ్వద్ధామ, అన్నదాన సమాజ అధ్యక్షులు జానపాటి రామసుబ్బయ్య వారి కమిటీ సభ్యులు చింతగింజల సుబ్రహ్మణ్యం, చొప్ప వెంకటేశ్వర్లు, చింతలపూడి పెంచలయ్య, ఆకురాతి లక్ష్మీకాంతం, దోనేపూడి కోటేశ్వరరావు, నందం పెంచలయ్య, జక్కా సుధాకర్, ఇనుకోటి వెంకట రమణయ్య, కడిమి హరికృష్ణ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ట్రస్ట్ వారు ప్రత్యేకంగా అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములుకు కాకాణి ఘన నివాళి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. అమరజీవి జయంతి కార్యక్రమానికి హాజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు, పలువురు ఆర్యవైశ్య సోదరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలనే నినాదంతో, తన ప్రాణాలను సైతం పణంగా పెట్టిన మహనీయుడు శ్రీ పొట్టిశ్రీరాములు అన్నారు. అమరజీవి త్యాగానికి ప్రతిఫలంగా తెలుగువారి కోసం ఆంధ్ర రాష్ట్రం అవతరించిందన్నారు. పొట్టి శ్రీరాములు పేరిట నెల్లూరు జిల్లాకు నామకరణం చేయాలని, దశాబ్దాలుగా పలువురు అనేక విజ్ఞప్తులు చేసినా, పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. పొట్టి శ్రీరాములకి నెల్లూరు జిల్లాకు ఉన్న అనుబంధ, సంబంధాల దృష్ట్యా, నెల్లూరు జిల్లాకు ఆయన పేరు పెట్టడం సమంజసమనే భావించిన కార్యరూపం దాల్చలేదని తెలిపారు. నెల్లూరు జిల్లాకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేసి, దశాబ్దాలుగా పెండింగులో ఉన్న అమరజీవి అభిమానుల కోరిక తీర్చిన మహనీయుడు స్వర్గీయ వై.యస్.రాజశేఖర్ రెడ్డి అన్నారు. అమరజీవి అడుగుజాడల్లో, ఆయన ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ, ప్రజలకు సహాయం చేస్తూ అండగా నిలిచిన వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. కూటమి పాలనలో విద్వేషాలు, కక్ష సాధింపులు తప్ప, మహనీయుల స్ఫూర్తితో పని చేయాలన్న ఆలోచన లేకపోవడం దౌర్భాగ్యం అన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు అందరం అమరజీవి జయంతి సందర్భంగా ఆయన చూపిన బాటలో నడుస్తూ, ఆయన ఆశయ సాధన కోసం పునరంకితమవుతామని ప్రతిజ్ఞ చేస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు.

## భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కృషి చేసిన మహనీయుడు అమరజీవి

(మొదటి పేజీ తరువాయి)



కల్వర్టు నిర్మించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును నగర ఆర్యవైశ్యుల తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి స్టీల్ రైలింగ్ వేపించినందుకు, ఆర్యవైశ్యుల స్మశాన వాటిక అభివృద్ధికి విరాళాన్ని అందజేసిన గుర్రం శింగయ్య, ఇస్కాల ప్రతాపలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ తన్నీరు మల్లికార్జున రావు, కాంస్య విగ్రహ దాతల కొంజేటి రవికుమార్, కొత్త వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, మురారి శెట్టి సుధీర్‌కుమార్, చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్‌బాబు, గుర్రం సింగయ్య చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, మంచి రాజు మురళీమోహన్, నగర ఆర్యవైశ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో సోమవారం నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎంఈవో షేక్ మస్తాన్ వలి పేర్కొన్నారు. ఆదివారం సెయింట్‌మేరీ పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలో ప్రభుత్వ ఉన్నత, సెయింట్‌మేరీ, హోలీ ఏంజెల్స్, గండిపాళెం గురుకుల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పది పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో రెగ్యులర్ విద్యార్థులు 529, ఓపెన్ స్కూల్ విద్యార్థులు 120 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను సిద్ధం చేసి ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా చర్యలు చేపట్టామన్నారు.

# గాంధీ ఆశ్రమంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి




**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరు పేట మండలం పల్లిపాడు గ్రామంలో ఉన్న పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో ఆది వారం సర్వమత ప్రార్థనలతోపాటుగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత ఆశ్రమ కమిటీసభ్యులు గంపల మంజుల మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము, నూలు మల సమర్పించారు. అలాగే ఆశ్రమ స్థలదాత పొనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము, నూలుమాల సమర్పించారు. అనంతరం అమరజీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల మంజుల మాట్లాడుతూ.. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో గాంధీజీ పరి చయంతో ఉద్యోగానికి రాజీనామా ఇచ్చారుఅని అన్నారు. మూడేళ్ళపాటు తలలో నాలుకగా సబ ర్మతీ ఆశ్రమంలో గడిపి గాంధీజీ ఆలోచనను, ఆచరణను తన రక్తంలో జీర్ణించుకున్నారని తెలిపారు. 1933 ఆగస్టు1 రాత్రి గాంధీజీతో పాటు బ్రిటిష్ ప్రభుత్వం నిర్బంధించిన 34 మందిలో పొట్టి శ్రీరాములు ఒకరని, ఇది ఆయనకు తొలిసారి జైలు జీవితాన్ని పరిచయం చేసిందన్నారు. పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఎంతో కృషి చేశారని, ఆయన ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 1952 అక్టోబర్ 10 నుంచి 58 రోజులపాటు మద్రాస్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని తెలిపారు. డిసెంబర్ 15న ఆయన ప్రత్యేక భాషా రాష్ట్రం కోసం అసువులు బాసి అమరజీవి అయ్యార న్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకటూరులోని విక్రమసింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యూ) ప్రాంగణంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆయన విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాలలు అర్పించి, ఘన నివాళి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. శ్రీ పొట్టి శ్రీరాములు భాషా పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు. భారతదేశ చరిత్రలో ఆయన చేపట్టిన నిరాహార దీక్ష గొప్ప అధ్యాయం. ఆయన త్యాగఫలితంగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. నేటి యువత ఆయన ఆశయాలను అనుసరిస్తూ సమాజసేవలో ముందుండాలి' అని పేర్కొన్నారు. అలాగే అమరజీవి పొట్టి శ్రీరాములు పేరుతో ఉన్న జిల్లాలో విద్యార్థిగా ఎదుగుతున్న ప్రతి ఒక్కరూ, తమ రంగాల్లో అత్యున్నత శిఖరాలను చేరుకోవడమే ఆయనకు నిజమైన గౌరవం. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలి. శ్రీరాములు గారి త్యాగాలను స్మరించుకుంటూ సమాజ సమస్యలపై అవగాహన పెంచుకోవాలి. సమాజ సేవా తత్వాన్ని అలవర్చుకోవాలి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సి.హెచ్. విజయ, కావలి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య టి.వీరారెడ్డి, ఇన్‌చార్జి పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఆర్.మధుమతి, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ్‌శంకర్ అల్లం, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బివి సుబ్బారెడ్డి, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుక సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు గారి త్యాగాలు, ఆశయాలు మరోసారి స్మరించుకుంటూ, యువత సమాజ సేవ పట్ల మరింత బాధ్యతాయుతంగా ముందుకు రావాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

# ఎంపీడీవో కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని నెల్లూరు రూరల్ మండల ఎంపీడీఓ వి.శైలేంద్ర కుమార్ కొనియాడారు. నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు చిన్నతనం నుంచే దేశభక్తిని పుణికి పుచ్చుకున్న పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. అదేవిధంగా పొట్టి శ్రీరాములు త్యాగాలు అజరామరమన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో దేశంలోనే గొప్ప మార్పుకు శ్రీకారం చుట్టిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆ మహనీయుని పోరాటస్ఫూర్తితోనే మనదేశంలో భాష ఆధారంగా అనేక రాష్ట్రాలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. స్వాతంత్ర్య భారతావని ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు కూడా అన్ని రాష్ట్రాలు వారి వారి సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ ఎటువంటి వివాదాలు లేకుండా ఐక్యతగా ఉండడానికి ప్రధాన కారణం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే అని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాములు మన జిల్లా వాసి కావడం.. మనందరి గర్వకారణమన్నారు. అమరజీవిని స్మరించుకోవడం, నివాళులర్పించడం మనందరి బాధ్యత రాష్ట్ర అవతరణకు, దేశ స్వాతంత్ర్య సమరంలో ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయమని, ఆయన స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ : ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తల్పగిరి రంగనాథ స్వామి రథోత్సవం సందర్భంగా ఆదివారం 6 వ డివిజన్ శెట్టిగుంట రోడ్డులో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వైఎస్‌ఆర్‌సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఏర్పాటు చేసిన స్వామి వారి ఉత్సవ విగ్రహాలను దర్శించుకుని చంద్రశేఖర్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రజలు, పార్టీ నేతలు కార్యకర్తలను చంద్రశేఖర్ రెడ్డి కలుసుకొని వారితో ఆప్యాయంగా మాట్లాడారు.

## నేటి నుండి టిట్కో గృహసముదాయానికి బస్సు సౌకర్యం



**కావలి, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశం, కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆదేశా లు మేరకు సోమవారం నుండి మద్దూరు పాడు టిట్కో గృహసముదాయంకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివా సులు తెలిపారు. ఈ బస్సు ప్రతిరోజూ ఉదయం కావలి బస్టాండ్‌లో 7.15 గంట లకు బయలుదేరి, టిట్కోకు 7.30 గంటలకు చేరుతుందని, అక్కడ 7.40 గంటలకు బయలుదేరి కావలికి 7.55 గంటలకు చేరుతుందని, మరలా సాయంత్రం 5.30 గంటలకు కావలిలో బయలుదేరి, 5.45 గంటలకు టిట్కో కు చేరి, 5.50 గంటలకు తిరిగి వస్తుందని వివరించారు. కావున టిట్కో గృహసముదాయంలో నివసిస్తున్న ప్రజలు, చిరుద్యోగులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు కోరారు.

**పది విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం :** సోమవారం నుండి జరు గనున్న 10వ తరగతి విద్యార్థులకు తమ స్వస్థలం నుండి పరిక్షా కేంద్రం హాల్‌టికెట్‌పై ఉచితంగా ప్రయాణించవచ్చని డీఎం శ్రీనివాసులు పేర్కొన్నా రు. పల్లెవెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు బస్సులలో మాత్రమే బస్సుపాస్ లేక పోయినా హాల్ టికెట్ చూపించి, పరీక్షాకేంద్రం వరకు ఉచితంగా ప్రయా ణించవచ్చని, పరీక్ష ఉన్నరోజునే అనుమతిస్తామని ఆయన వివరించారు.

## అమరజీవికి ఘన నివాళి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా ఆదివారం బోగోలు మండలంలోని జువ్వలదిన్నె అమరజీవి స్మారక భవనంలో ఆయన విగ్రహానికి బోగోలు తహసీల్దార్ సురేష్ బాబు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భగా తహసీల్దార్ సురేష్ బాబు మాట్లాడుతు పొట్టి శ్రీరాములు (1901 మార్చి 16-1952 డిసెంబరు 15) ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు. ఆంధ్రులకు ప్రాతః. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. మహాత్మాగాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అని అన్నారు. ఈ కార్యకరమంలో స్థానికులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ములుమూడి కలుజుపై వంతెన నిర్మించాలి : సీపీఎం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రల 9వ రోజు పర్యటనలో భాగంగా ములుమూడి గ్రామంలో ములుమూడి కలుజు, పూడిక తీయని డ్రైనేజీ కాలవలను, అపరిశుభ్రంగా ఉన్న వీధులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్‌లు మాట్లాడుతూ.. గత తొమ్మిది రోజులుగా స్థానిక సమస్యలపై మండలంలో పర్యటిస్తున్నామని, మా దృష్టికి అనేక సమస్యలు వచ్చాయని అనేకమంది విద్యుత్ చార్జీలు పెరిగాయని చెప్పారని, ఆరు నెలలుగా ములుమూడి పంచాయతీలో డ్రైనేజీ కాలవలను పూడిక తీయ కుండా వదిలేసారని, వీధులను చిమ్మకుండా వదిలివేయడంతో అపరిశుభ్రతతో మురికి కుపాలుగా మారాయని వెంటనే పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల చేత డ్రైనేజీ పూడికను తీయించి వీధులను శుభ్రపరచాలని అన్నారు. అలాగే వర్షాకాలంలో ములుమూడి చెరువు నుంచి కలుజు గుండా పోయే నీళ్లు ప్రమాదకరంగా ప్రవహిస్తాయని వాహనాలు కొట్టుకుపోతున్నాయని కాబట్టి ములుముడి కలుజు పై వంతెన నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రూరల్ మండల కమిటీ సభ్యులు అట్లా అనిల్, గుంటి నాగరాజు, పర్చూరు ప్రభాకర్, ఎడవల్లి రమణయ్య, జానా లక్ష్మీప్రసాద్, మరిమేసి కామాక్షయ్య, ఎస్కె అబ్దుల్లా, ఎస్.కె అమీర్‌షా, శ్రీపతి దయాకర్, వి.వెంకట రమణయ్య, పి.మనోహర్, సాదేపల్లి ఏడుకొండ లు, తాళ్లూరు రాజా, బండి మురళిలు పాల్గొన్నారు.

# ఎస్టీ వర్గీకరణ భేరీ జయప్రదం చేయండి



**యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెసి పెంచలయ్య**

**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎస్టీల వర్గీకరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ నెల్లూరులో ఏప్రిల్ 14వ తేదీన యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్టీ వర్గీకరణ భేరీకి రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన యానాదులు, ఉద్యోగ సంఘ ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసి పెంచలయ్య పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు ఆ సంఘ నాయకులతో కలిసి ఆయన ఎస్టీ వర్గీకరణ భేరీ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 37లక్షల గిరిజన జనాభాలో 10లక్షలు యానాది జనాభా 30శాతం ముందంజలో ఉందని తెలిపారు. ఆర్థికంగా రాజకీయంగా సామాజికపరంగా వెనుకబడి ఉందని అందుకు ప్రత్యేక వర్గీకరణ అవసరమని పేర్కొన్నారు. యానాదులలో అమాయకత్వం, నిరక్షరాస్యత, భయం వంటి కారణాలు ఉన్నాయని అందుకోసమే సుప్రీంకోర్టు 2024 ఆగస్టు 1వ తేదీన ఇచ్చిన తీర్పును అనుసరించి ఎస్టీ వర్గీకరణ చేసి యానాదులకు న్యాయం చేయాలని కోరారు. ఎస్సీల్లో ఏబిసిడి వర్గీకరణ లాగానే ఎస్టీల్లో కూడా వర్గీకరణ చేయాలన్నారు. రాష్ట్రంలో యానాదుల సమస్యలను, ఇబ్బందులను తెలియజేసేందుకు చట్టసభల్లో ఒక్కరికి కూడా ప్రాధాన్యత లేదని తెలిపారు. రాజకీయ పార్టీలు యానాదులను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటుందని మా జనాభా ఉన్న దగ్గర కూడా రాజకీయంగా మా వాటా ప్రకారం పదవులు కూడా దక్కటం లేదని ప్రశ్నించారు. గతంలో టిడిపి ప్రభుత్వం హయాంలో యానాదుల కోసం నెల్లూరులో ప్రత్యేకంగా ఐటిడిఏ కార్యాలయం ఏర్పాటు చేశారని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు నిర్వీర్యం చేసాయన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో యానాదులకు న్యాయం జరిగేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా చైర్మన్ రాపూరి కృష్ణయ్య, అధ్యక్షుడు మురళి, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చేవూరు సుబ్బారావు, జిల్లా కోశాధికారి పోట్లూరి రాజమౌళి, ప్రధాన కార్యదర్శి మలికి చెంచయ్య, నాయకులు చలంచర్ల రవీంద్ర, శివకుమార్, ఉషా తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలి : మన్నేటి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాలని తెలుగు దేశం రాష్ట్ర కార్యదర్శి, మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తన నివాసంలో ఉదయగిరి మండల టీడీపీ యువత జల్సా యాదవ్, హరీష్ యాదవ్ లు ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత రాజకీయాల్లో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో యువత పాత్ర కీలకం కావాలని పిలుపునిచ్చారు. ఉదయగిరి శాసనసభ్యులు నిర్వహించే కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ నుండి ప్రతీ సేవా కార్యక్రమాన్ని ప్రజలకు చెరువ చేయటంలో క్రియాశీలక పాత్ర పోషించిన జల్సా యాదవ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత సత్తా చాటాలని అత్యధిక పంచాయతీలు గెలిపించి ఎమ్మెల్యేకు అందజేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నుంచి అందే ప్రతి సంక్షేమ ఫలాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు యువత ప్రధాన పాత్ర పోషించాలని గ్రామీణ ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉండి పార్టీ ప్రతిష్టను పెంపొందించే విధంగా ప్రజలతో మమేకం కావాలని యువతకు సూచించారు.

## పదో తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

● **నెల్లూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ**



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని చింతారెడ్డిపాలెం నందు నెల్లూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ నివాసం నందు వారు మాట్లాడుతూ.. రేపటి నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు వారి భవిష్యత్తుకు ఒక మైలురాయి, కావున మీ భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధిస్తారని, ఉత్తమ ఫలితాలతో జిల్లాను మంచి స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. అలాగే తల్లితండ్రుల ఆకాంక్షలను అనుగుణంగా అధ్యాపకుల శ్రమతో మీకు అందించిన చదువును ఉత్తమ ఫలితాల సాధన ద్వారా వారికి ఆనందం కలిగించాలని ప్రతి విద్యార్థిని ఆశీర్వదిస్తున్నానని తెలియజేశారు. అలాగే తల్లితండ్రులకు నా విజ్ఞప్తి.. మార్కులు, ర్యాంకులు పోటీ ప్రపంచంలో అవసరమే కానీ అవి మన పిల్లల భవిష్యత్ ను నిర్దేశించవు అందుకే మనం అందరం వారి ప్రతిభ మరియు కష్టాన్ని గుర్తించి వాళ్ళకి అండగా నిలవాలని తెలియజేశారు. అలాగే వారి ప్రతిభను ప్రోత్సహించి వారికి నచ్చిన రంగాల్లో రాణించేలా కృషి చేయాలని పేర్కొన్నారు.

## అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోనే బస్ స్టాండ్ సెంటర్ దగ్గర శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి మజ్జిగ చలివేంద్రం పెట్టి అందరికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ జిల్లా అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య, పొట్టి సుధాకర్, తన్నీరు సురేష్, రాచపూటి ధనుంజయ, జొన్నలగడ్డ బ్రహ్మయ్య, గుబ్బం మీరా మధు, పినెల ప్రభాకర్, వాకాటి ప్రసాద్, ఆకులూరు విజయ, శ్రీ పొట్టి శ్రీరాములు గారి అభిమానులు ఆర్యవైశ్య సంఘం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యవారిపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణాలు



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని అయ్యవారిపల్లి పంచాయితీలో మండల నిధులతో రూ. 10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకి ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి ఆదివారం శంకుస్థాపన నిర్వహించారు. పనులును త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, అయ్యావారిపల్లి, సర్పంచ్ చింతన బోయిన దుర్గాప్రసాద్, బాలినేని మాబయ్య, లకిడి బ్రాహయ్య, కాసింపీరా, వెంకటరెడ్డి, చింతం రెడ్డి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దేవుడు మంచి జ్ఞానం ఇవ్వాలి : మాజీ ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గంలో నేటి నుంచి పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. అలాగే విద్యార్థులు పరీక్షల హాలుకు వెళ్లే ముందు తమ హాల్ టికెట్ ను సరైన సమయానికి హాజరవ్వాలని, అలాగే ప్రతి విద్యార్థిని, విద్యార్థులు బాగా చదువుకొని మంచి జ్ఞానం కలిగి ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, ప్రతి ఒక్కరికి దేవుని ఆశీర్వాదాలు మంచి జ్ఞానాన్ని ఇవ్వాలనికోరుతూ పదో తరగతి పరీక్షలు వ్రాయుచున్న విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# జాతిపితా మహాత్మగాంధీ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహ ప్రాంగణంలో జాతి పితా మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటుకు ఆదివారం భూమిపూజ జరిగింది. ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి టీడీపీ మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, బక్కయ్య నాయుడు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. టెంకాయలు కొట్టి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతోనే జాతి పితా మహాత్మగాంధి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోగలుగుతున్నామన్నారు. పొదలకూరులో మహాత్మ విగ్రహం నెలకొల్పాలన్నా ఆర్యవైశ్యుల కోరిక కల నెరవేరిందన్నారు. పూర్తి సహాయ సహకారాలు ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే సోమిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అమల్తలూరు చెంచయ్య మాట్లాడుతూ.. గత కొంతకాలంగా పొదలకూరులో మహాత్మగాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలని అనుకున్నామని ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రత్యేక చొరవతోనే తమ కల సాకారమైందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డికి ఆర్యవైశ్య సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు, సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్య యాత్రలలో శ్రీనివాసరావు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ప్రజాచైతన్య యాత్రలలో పాల్గొన్న ఆదివారం ఉదయం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు 54 డివిజన్ భగత్ సింగ్ కాలనీలో ప్రజా చైతన్య యాత్రలో పర్యటించారు. వి.శ్రీనివాసరావు పెన్నానది ఒడ్డునే ఉన్న తాగేందుకు గుక్కెడు నీళ్లు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జలజీవన్ మిషన్ పేరుతో ఉచితంగా నీళ్లు ఇస్తామని నరేంద్ర మోడీ చెప్తున్నారు కానీ నెల్లూరు సిటీలో ఇంటి పన్నులు, కొళాయి పన్నుల వసూళ్ల కోసం ప్రజలను వేధింపులు చేస్తున్నారన్నారు. పెన్నానది రివిట్మెంట్ గోడ కాంట్రాక్టర్ల జేబులు నింపడం కోసం పేద వాళ్ళ ఇళ్ళని అన్యాయంగా కూలుస్తున్నారని కాంట్రాక్టర్ ప్రయోజనాల కోసం డిజైన్ మార్చడం సరైన పద్ధతి కాదని తెలిపారు. భగత్ సింగ్ కాలనీ డ్రైనేజీ నీరు పోకుండా కాంట్రాక్టర్ల ప్రయోజనం కోసం అడ్డుకట్ట వేసి దుర్గంధంగా మురుగమయం చేశారని 24 గంటల్లో మురుగునీరు క్లియర్ చేయకపోతే ప్రజలను కదిలించి కట్టను పగలగొడతాం అని ఇరిగేషన్ అధికారులను హెచ్చరించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఇంటి పన్నులు కొళాయి పన్నులు బలవంతపు వసూళ్లకు వ్యతిరేకంగా, ప్రజల మౌలిక సదుపాయాల కల్పన కోసం సిపిఎం చేసే ఉద్యమాలు పోరాటాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ.నాగేశ్వరరావు, షేక్.మస్తాన్ బి, పి.సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, మూలం ప్రసాద్, షేక్ జాఫర్, పి.వేణు, శాఖా కార్యదర్శులు షేక్ కరిముల్లా, గడ్డం శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తట్టువర్తి రమేష్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా కావలి ఆర్యవైశ్య అధ్యక్షులు తట్వర్తి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటిగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు ఆర్యవైశ్య నేతలు మాట్లాడుతూ.. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయులను అని ఆ మహనీయుని జ్ఞాపకం చేసుకుంటా ఎంతో గొప్ప ధన్యత అన్ని ఈరోజు మనం ఇలా స్వేచ్ఛగా ఉన్నాము అంటే అటువంటి మహనీయుల దయ, కటాక్షం అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ వాసు, ఆర్యవైశ్య నేతలు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్, అమర సుబ్బారావు, అమర గుప్తా, తిరువీధి ప్రసాద్, చక్రి, వేముల సునీల్, గాదం శెట్టి మధుసూదన్, సునీల్, వైభవ్ సురేష్, మొగళ్ళపల్లి రాజా, చక్రి, ఓరుగంటి సురేష్, వేమా రమేష్‌లు పాల్గొన్నారు.

# అలుపెరగని ఉద్యమం.. నిస్వార్థ త్యాగం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు ఆలోచనలను, భావాలను అందరం పాటించాలని పొట్టి శ్రీరాములు స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలి అని హాజీ షేక్ ఇంతియాజ్ ఆదివారం ఉదయం పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పిస్తూ తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాలను అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ (ఐహెచ్‌ఆర్‌పీసీ) ఆంధ్రప్రదేశ్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ మరియు మదీనా వాచ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ హాజీ షేక్ ఇంతియాజ్ ఘన నివాళి అర్పించారు. ఈ దేశం ఎప్పటికీ శ్రీ పొట్టి శ్రీరాములు సేవలకు కృతజ్ఞతతో ఉంటుందని తెలిపారు. దళితులకు ఆలయ ప్రవేశం చేయించిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఏకాంత సేవ



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేటలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఏకాంత సేవ వైభవంగా జరిగింది. రామాయణం మణిశంకర్ వారి కుటుంబ సభ్యులు ఉభయ కర్తగా వ్యవహరించారు. అర్చకులను దేవాలయ ఆలయ మర్యాదలతో ప్రజలు ఇంటివరకు తీసుకొని వచ్చు కార్యక్రమం జరిగింది.

## ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా పోరాడిన వ్యక్తి అమరచి పొట్టి శ్రీరాములు అని తెలుగుదేశం పార్టీ నాయకులు దుగ్గిశెట్టి హరినాథ్ పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 124వ జయంతిని పురస్కరించుకొని ఆర్యవైశ్య నాయకులతో కలిసి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దర్శి మాలకొండయ్య, సొల్లేటి ప్రభాకర్, కారం శెట్టి ప్రసాద్, రవి, కిషోర్, సుబ్బారావు తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అచ్చమాంబ పొంగళ్ళు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పొంగూరు మాలిచేలో వెలసిన అచ్చమాంబ ఆలయం వద్ద ఆదివారం భక్తులు ఘనంగా పొంగళ్ళు పొంగించారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాసాలు ఉండి పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కోర్కెలు తీర్చే కలపవల్లిగా నెలకొన్న ఈ ఆలయం వద్దకు భక్తులు సుదూర ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయం వద్దకు వచ్చినటువంటి భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలను కావలి మాజీ శాసనసభ్యులు రామ్‌రెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆదేశాలతో క్యాంపు కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. మొదటిగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయుడని ఆయన చేసిన కార్యాలను ఘనంగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగాలు అజరామరం

- భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు పొట్టి శ్రీరాములు
- ఆ మహనీయుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి
- జిల్లాకు ఆ ధన్యజీవి పేరు పెట్టడం మనందరికి గర్వకారణం
- ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి : కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర సాధనకు తన ప్రాణాలను పణంగా పెట్టిన పొట్టి శ్రీరాములు త్యాగాలు చరిత్రలో అజరామరంగా నిలిచి ఉంటాయని కలెక్టర్ ఆనంద్ అన్నారు. ఆదివారం ఉదయం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద గల శ్రీరాములు గారి విగ్రహానికి కలెక్టర్ ఆనంద్, కమిషనర్ సూర్య తేజ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు త్యాగాలు అజరామరమన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో దేశంలోనే గొప్ప మార్పుకు శ్రీకారం చుట్టిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆ మహనీయుని పోరాటస్ఫూర్తితోనే మనదేశంలో భాష ఆధారంగా అనేక రాష్ట్రాలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. స్వాతంత్ర్య భారతావని ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు కూడా అన్ని రాష్ట్రాలు వారి వారి సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ ఎటువంటి వివాదాలు లేకుండా ఐక్యతగా ఉండడానికి ప్రధాన కారణం అమరజీవి పొట్టి శ్రీరాములు గారి త్యాగ ఫలితమే అని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాములు గారు మన జిల్లా వాసి కావడం.. మనందరి గర్వకారణమన్నారు. అమరజీవిని స్మరించుకోవడం, నివాళులర్పించడం మనందరి బాధ్యతగా కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర అవతరణకు, దేశ స్వాతంత్ర్య సమరంలో ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయమని, ఆయన స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, పలువురు ఆర్యవైశ్య నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్టీ లబ్ధిదారులను గుర్తించి వారికి పని కల్పించాలి




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ పథకంలో పనులను అడగలేని పేద ఎస్టి లబ్ధిదారులను గుర్తించి, వారిని ప్రోత్సహించి పని కల్పించాలని ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ సూచించారు. ఆదివారం నెల్లూరు నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు పై క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణులకు ఉపాధి కల్పించే ఈ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ ను వేజ్ కాంపోనెంట్‌ను పెంచాలన్నారు. నిర్ణీత వంద రోజుల పని దినాలను కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించలేదనే మాట రాకుండా అన్నివిధాలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల అభివృద్ధి, గ్రామస్తుల పురోభివృద్ధి ఆయా గ్రామాల ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల చేతిలోనే ఉంటుందన్నారు. వేజ్ కాంపోనెంట్ పెరగకపోతే గ్రామాల అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందుకోసమే మెటీరియల్ కాంపోనెంట్, వేజ్ కాంపోనెంట్ పెంపును సమర్థంగా అమలు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా మెటీరియల్ కాంపోనెంట్ పెంచేందుకు గాను మెటీరియల్ అవసరాన్ని అంచనా వేయడంతో పాటు ప్రతి పనికి అవసరమైన మెటీరియల్ అంచనాలను సరిగ్గా లెక్కించాలన్నారు. మెటీరియల్ సరఫరా సమర్థవంతంగా నిర్వహించాలని, అలాగే నాణ్యతను కచ్చితంగా పరిశీలించాలన్నారు. మెటీరియల్‌ను తక్కువ ఖర్చులో అందుబాటులో ఉంచేందుకు స్థానిక వనరులను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా వేజ్ కాంపొనెంట్ పెంపు కోసం కార్మికుల హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలని, పథకం ప్రకారం పనితీరు ఆధారంగా సరైన వేతనం పొందేలా చూడాలని, తాము పొందాల్సిన వేతనం గురించి కార్మికులకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. ఆయా పనుల గురించి, పని విధానం గురించి సంపూర్ణ అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా పథకం లబ్ధిదారుల్లో ఎస్సీ, ఎస్టి, బీసీలు తక్కువగా ఉంటున్నారని, నోరు తెరచి అడగలేని పేద ఎస్ టి కుటుంబాల్లోని వారికి ఆధార్ కార్డులు ఇప్పించి, తద్వారా జాబ్ కార్డులు అందజేసేందుకు కృషి చేయాలన్నారు. సాధారణంగా ఎస్టీలు రోజువారి వేతనాలు ఆశిస్తారని, వారికి ఉపాధి హామీ పథకంపై అవగాహన కలిగించి ప్రోత్సహిస్తే ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి సున్నితమైన అంశం గురించి వారికి అర్థమయ్యేరీతిలో వివరించాలన్నారు. వాస్తవంగా పనిలేని వారికి తప్పనిసరిగా ఉపాధి కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. క్షేత్రస్థాయిలో మరింత మెరుగ్గా పనిచేసేందుకు ఇస్తున్నటువంటి శిక్షణను ఉపయోగించుకొవాలన్నారు. శిక్షణనందిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సంచాలకులు వికె షణ్ముఖ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు ఫామ్ పొండ్స్‌ను తవ్వించుకోవచ్చునని, దీని ద్వారా వర్షపు నీటిని నిల్వచేయడం, నీటి కొరత సమస్యను తగ్గించడం, భూగర్భ జలాల రీఛార్జ్ చేయడం వంటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. దాంతో రైతులకు ఏడాది పొడవునా సాగు నీరు అందుతుందన్నారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కోసం స్థానికంగా ఉండే వ్యవసాయ సహాయకుల సేవలను వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ చెల్లింపులు నెలాఖరులోపు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అధికారి గోపీచంద్, డ్వామా పిడి గంగా భవాని, డ్వామా ఫైనాన్స్ అధికారి కనకదుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి



**కావలి, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర అవతార మూర్తి, ఆంధ్రులకు ఆదర్శప్రాయుడు శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి టీడీపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆంధ్రరాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు వారందరికీ చిరస్మరణీయుడు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం దీక్ష చేశారు. దీక్ష చివరి రోజు ప్రాణాలు వదిలారు. ఆయన పోరాట ఫలితంగా 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు స్మరించుకోవాల్సిన అవసరం ప్రతి ఆంధ్రుడు మీద ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తట్టవతి వాసు, కావలి 26వ వార్డు ఇంచార్జి గంగినేని వెంకటేశ్వర్లు, కావలి హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బొబ్బ సాయి, కావలి హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఏటూరి శివ, టీడీపీ నాయకులు తిరివీది ప్రసాద్, కవితా ప్రసాద్, జనిగర్ల మనోహర్ యాదవ్, కిరణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం జలాశయం సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీపోతురాజు గంగమ్మతల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు ఆదివారంతో వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా వేదపండితుల వేదమంత్రోచ్ఛరణాల మధ్య ప్రాతఃకాల పూజ, ప్రతిష్ట హెూమం, శాంతి పౌష్టిక హెూమలు, గర పూజ, యంత్ర, విగ్రహ, ప్రాణ, గోపుర, శిఖర ప్రతిష్టలు, మహాకుంభాభిషేకం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధుల్లో అమ్మవారి గ్రామోత్సవం చేపట్టారు. భక్తులు అమ్మవారి వాహనం వెంట వారుకడవతో నీరుపోసి కాయాకర్పూరం అందజేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాగా ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి, జడ్పీటీసీ మోడి రామాంజనేయులు, ప్రాజెక్టు చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, మాజీ సొసైటీ అధ్యకుడు మూలె వినయ్ రెడ్డిలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు వారికి వేదమంత్రాలతో ఆశీర్వాచనాలు అందించారు. కమిటీ ఆహ్వానం మేరకు ఉత్సవాల విజయవంతానికి సహకరించిన ప్రతిఒక్కరికి ఆలయ కమిటీ చైర్మన్ పాముల రమణయ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గాయపడ్డ వృద్ధుడు మృతి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కుర్రపల్లి బీసీ కాలనీలో ప్రమాదశాత్తు ఒంటికి నిప్పంటుకున్న కూర్మాయి చినపెంచలయ్య (72) అనే వృద్ధుడు ఆదివారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శనివారం చినపెంచలయ్య తన నివాసంలో వేడినీళ్లు కాచేందుకు పొయ్యి మంట వేస్తుండగా ప్రమాదవశాత్తు ఒం టికి నిప్పంటుకుని తీవ్ర గాయాలైన సంఘటన విధితమే. కాగా కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతిచెందాడు. అతని బంధువులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

## మద్యం దుకాణంలో చోరీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పంచాయతీ బస్టాండ్ సెంటర్కు సమీపంలో ఉన్న మద్యం దుకాణంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకొంది. దుకాణం వెనుక వైపున్న కిటికీని ధ్వంసం చేసి దుకాణంలోకి ప్రవేశించారు. నగదు కౌంటర్లో ఏమీ లేకపోవడంతో అక్కడున్న -చిల్లర నగదును తీసుకున్నారు. అలాగే ఎనిమిది మద్యం సీసాలతోపాటు దుకాణంలో ఉన్న సీసీ కెమెరా హార్డ్ డిస్కు చోరీ చేశారు. దుకాణం సమీపాన నిర్మాణంలో ఉన్న భవనంపై తాపీగా మద్యం సేవించి చిల్లర నగదును అక్కడ పడేసి వెళ్లారు. ఆదివారం ఉదయం దుకాణం తీసిన వ్యక్తి విషయాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారిస్తున్నారు.

## ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి



**అనుమసముద్రంపేట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని తహసిల్దార్ కార్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ రాజేంద్ర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రసన్న వెంకటేశ్వర స్వామికి పుష్పాలంకరణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం సాయంత్రం ప్రసన్న వెంకటేశ్వర స్వామికి పుష్పాలంకరణ అత్యంత వైభవంగా అలంకరించారు. ఉబయకర్తలుగా హనుమంత రావు, గోపి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన సిబ్బంది ఇంకా ఆలయ అర్చకులు పాల్గొన్నారు. భక్తులు విశేషంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# తెలుగురాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగురాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీ పొట్టిరాములు త్యాగం చిరస్మరణీయమని, తెలుగుప్రజలంతా స్మరించు కోవాలని ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు పేర్కొన్నారు. ఆదివారం పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా రవాణాశాఖా కార్యాలయంలో అమరజీవి చిత్రపటానికి రాములు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాషాప్రతిపదికన ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం శ్రీరాములు 58రోజులపాటు ఆమరణనిరాహారదీక్ష చేపట్టి అశువులు బాసారని, ఆయన త్యాగఫలితంగా ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ ఏర్పాటైందని రాములు పేర్కొన్నారు. శ్రీరాములు తన 25వ ఏటనే భార్య, బిడ్డను కోల్పోయి తన ఉద్యోగానికి రాజీనామా చేసి సబర్మతి ఆశ్రమంలో ఉంటూ భారదేశ స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారని, నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బ్రిటిస్‌పాలనాకాలంలో మద్రాస్ ప్రెసిడెన్సీలో భాగంగా ఉండేదని, అప్పట్లో తెలుగువారు ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించగా పొట్టి శ్రీరాములు ఆందోళనకు దిగడంతో పాటు ఆమరణనిరాహారదీక్ష చేపట్టి 58రోజులకు తుదిశ్వాస విడిచారని ఆయన తెలిపారు. ఆంధ్రుల మదిలో ఆయన చిరస్మరణీయుడని ఎంవిఐ పేర్కొన్నారు. కార్యక్రమంలో రవాణాశాఖ కార్యాలయ సిబ్బంది, పలువురు వాహనకారులు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో పని చేస్తే రాబోయే రోజుల్లో విజయం మనదే



**బీజేపీ జిల్లా అధ్యక్షుడు సీపారెడ్డి వంశీదర్ రెడ్డి**

**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆదివారం జలదంకి గ్రామంలోని ముడి కిషోర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన బిజెపి మండల కమిటీ కార్యవర్గ సమావేశంలో నెల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బిజెపి జలదంకి మండల అధ్యక్షుడిగా ఎన్నిక కాబడిన కిషోర్ రెడ్డిని, నూతన మండల కార్యవర్గ కమిటీ సభ్యులని అభినందించారు. ఈ సందర్భంగా వంశీదర్ రెడ్డి మాట్లాడుతూ.. బూత్ స్థాయిలో పని చేస్తే రాబోయే రోజుల్లో విజయం మనదే అని సంస్థాగతంగా బలంగా ఉన్నప్పుడే ఎన్నికలలో ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. కమలం జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలుపనిచేయాలన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా డ్రైనేజ్ సెల్ కో కన్వీనర్ చల్లా హనుమ రెడ్డి, మాజీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బండారు తిరుపతి రెడ్డి, యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డే శ్రీనాథ్ రెడ్డి, ఎస్సీ మోర్చా నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు పరుసు మధు, జలదంకి మండల ప్రధాన కార్యదర్శి రాకేష్ వంటేరు, గంగ పట్ల మహేంద్ర, మాజీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు బలబద్రం ప్రభాకర్, యువ మోర్చా మండల అధ్యక్షులు అత్తిన చైతన్య యాదవ్, బిజెపి ఉపాధ్యక్షులు కమతం బాలకోటయ్య యాదవ్, మైనారిటీ మోర్చా మండల అధ్యక్షుడు షేక్ కరీముల్లా, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు వంశి, సీనియర్ నాయకుడు ఉంగవరపు మధుసుధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దినదినప్రవర్ధమానమవుతున్న ఏపీ కాట్వా : రిటైర్డ్ ఎంపీడీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాపు ఉపాధ్యాయసంఘం (ఏపికాట్వా) నెల్లూరు జిల్లాలో దినదినప్రవర్ధమానమవుతుందని, కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు సంఘాన్ని బలోపేతం చేసేందుకు నిరంతరం పట్టుదలగా శ్రమిస్తున్నారని, ఆయన కృషి అమోఘమని సంగం మండల విశ్రాంత మండలపరిషత్ అభివృద్ధి అధికారి శింగంశెట్టి జయరామయ్య పేర్కొన్నారు. కమతం సుబ్బారావు ఆధ్వర్యంలో కాట్వా కోవూరు నియోజకవర్గ పాకెట్‌డైరీలను జయరామయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనవంతుగా కాట్వాకు అండగా నిలుస్తానని, సంఘ బలోపేతానికి సంపూర్ణసహకారమందిస్తానని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పరిచయాలను పెంచుకొని సంఘ బలోపేతానికి దోహదపడేలా అందరూ కృషిసాగించాలన్నారు. సంఘంలోని ప్రతి ఒక్కరూ సమిష్టిబాధ్యతగా సంఘ పటిష్టతకు, బలోపేతానికి కృషిచేయాలని జయరామయ్య పిలుపునిచ్చారు. కాట్వా ప్రధానకార్యదర్శి పున్నపు చంద్రమౌళి ఆహ్వానంతో ఏర్పాటైన సభలో డైరీల ఆవిష్కరణ, సభ్యత్వనమోదు కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి కోట అనిల్‌కుమార్ మాట్లాడుతూ కాట్వా ఆవిర్భావం నుండి నేటివరకు జరుగుతున్న పరిణామాలు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు కృషి, పట్టుదల, సంకల్పం గురించి వివరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో కమిటీ ఏర్పాటయ్యాక ద్వితియ వార్షికోత్సవం జరుగుపుకుటున్నామన్నారు. అందరూ కాట్వా సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. సంఘ ఆశయాలను అందరికి వివరించి ఉపాధ్యాయుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి, కోర్కెల సాధనకు, హక్కుల పరిరక్షణకు ప్రత్యేకశ్రద్ధతో చేస్తున్న కృషిని కాపు ఉపాధ్యాయులకు వివరించి వారందరినీ కాట్వాలోకి ఆకర్షితులను చేసి ఆహ్వానించాలని సుబ్బారావు కోరారు. కోవూరు నియోజకవర్గ అధ్యక్షుడు జగన్నాధ వెంకటేశ్వర్లు, ఆయన సతీమణి సైన్స్ ఉపాధ్యాయిని సరస్వతిలు టెన్త్ విద్యార్థులకు పరిక్షలమెటీరియల్‌ను అందజేస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమానికి సంపూర్ణ సహకారమందించిన ఆవుల శ్రీనివాసులు దంపతులకు సుబ్బారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధానకార్యదర్శి పున్నపు చంద్రమౌళి, సహాధ్యక్షుడు మద్దూరు మల్లికార్జున, పూల మల్లికార్జునలు సభ్యత్వం స్వీకరించారు. రిటైర్డ్ ఎండివో జయరామయ్య, రిటైర్డ్ ఏఎస్‌డబ్ల్యువో పరబ్రహ్మంలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాట్వా నాయకులు తుమ్మల మధుసూధనరావు, గార్లపాటి రవికృష్ణ, ఆవుల శ్రీనివాసులు, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు వెంటనే చెల్లించాలి : కమీషనర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఇంటి, కొళాయి పన్నులను వెంటనే చెల్లించాలని, మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని స్థానిక మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ కోరారు. ఆర్థిక సంవత్సరాంతం కావడంతో ఈనెల 31వ తేదీలోగా అందరూ తమ ఇంటిపన్నులు, కొళాయి పన్నులను చెల్లించాలన్నారు. గత నాలుగైదు రోజులుగా ఆత్మకూరులో మైక్‌ద్వారా ప్రచారం చేయిస్తున్న కమీషనర్ మున్సిపల్ పరిధిలోని ప్రాంతాలవారీగా సిబ్బందిని బృందాలుగా ఏర్పాటుచేసి పన్నులు వసూలు చేయిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ.. పన్నులను బకాయిలుగా ఉంచడం సరికాదని, అభివృద్ధి, కనీససమస్యల పరిష్కారం కుటుంపడుతుందని, వెంటనే చెల్లించాలని కోరారు. అదీగాక మార్చినెల దాటితే అపరాధరుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. అందువలన అందరూ సకాలంలో పన్నులు చెల్లించాలని, తద్వారా మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. పన్నులు చెల్లిస్తేనే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని కూడా గంగాప్రసాద్ పేర్కొన్నారు. ప్రజలు ఏమాత్రం తాస్కారం చేయకుండా ఈనెలాఖరులోగా పన్నులు పూర్తిగా చెల్లించాలని కమీషనర్ కోరారు.

## ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలంలోని పల్లిపాడులో గల ప్రభుత్వ డైట్ నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు, ఆంధ్ర రాష్ట్ర అవతరణకు కారకుడు అయిన శ్రీ పొట్టి శ్రీరాములు జయంతోత్సవం ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఛాత్రోపాధ్యాయుల సమక్షంలో ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటేశ్వర రావు తెలియచేశారు. ఈ సందర్భంగా మొదట శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు జీవిత విశేషాలను, అలాగే 1950ల్లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు దారితీసిన అప్పటి పరిస్థితులను, అందుకోసం శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన ఆమరణ నిరాహార దీక్ష, ప్రాణత్యాగాన్ని గురించి తెలిపారు. అలాగే ఉపన్యాసకులు, ఛాత్రోపాధ్యాయులు శ్రీ పొట్టి శ్రీరాములు హరిజనుల ఆలయం ప్రవేశానికై చేసిన కృషిని గురించి, గాంధీజీతో ఆయనకు గల సాన్నిహిత్యం గురించి, నెల్లూరు జిల్లాకు శ్రీ పొట్టి శ్రీరాములు పేరు పెట్టడానికి గల నేపథ్యం గురించి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు డి.నరసింగ రావు, కె.విజయచంద్ర, ఎన్.శివ, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎంపై అబద్ధపు ఆరోపణలు చేయడం తగదు

**- నెల్లూరు పార్లమెంట్ విభిన్న ప్రతిభవంతుల ప్రధాన కార్యదర్శి బత్తల శ్రీనివాసులు**



**దుత్తలూరు, మేజర్‌న్యూస్ :** దెయ్యాలు వేదాలు బోధించినట్టు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాటలు ఉన్నాయని నెల్లూరు పార్లమెంట్ విభిన్న ప్రతిభవంతుల ప్రధాన కార్యదర్శి బత్తల శ్రీనివాసులు ఎద్దేవాచేశారు. ఆదివారం దుత్తలూరు మండలం తన కార్యలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబుపై అబద్ధపు ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని, పార్టీలకతీతంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పని చేస్తూ.. ప్రజానీకానికి ఈ 9నెలల్లో అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తుండడం మనందరం చూస్తున్నామని, లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదన్నారు. అది ఒకసారి మీరు గుర్తు చేసుకోవాలని క్రమశిక్షణ లా అండ్ ఆర్డర్, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమని, ఇకనైనా రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడలని ఆయన తెలియజేశారు.

# వైసీపి 14వ డివిజన్ ఇన్‌చార్జ్‌గా కె.గిరిధర్ రెడ్డి

## ఎమ్మెల్సీ పర్వత రెడ్డి వెల్లడి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయం లో 14 డివిజన్ ప్రజల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి 14వ డివిజన్ వైసిపి ఇన్‌చార్జ్‌గా కొండమరెడ్డి గిరిధర్ రెడ్డిని ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గిరిధర్ రెడ్డిని ఎంపిక చేసినట్లు ప్రకటించడంతో డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివిజన్లోని పలువురు నాయకులు మాట్లాడుతూ.. గిరిధర్ రెడ్డిని డివిజన్ ఇన్‌చార్జ్‌గా నియమిం చడంతో డివిజన్ ప్రజల్లో నూతన ఉత్సాహం ఏర్పడుతుందన్నారు. గిరిధర్‌రెడ్డితో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా తామంత సేవలందిస్తామని తెలిపారు. డివిజన్లో ప్రజలకు అండగా ఉంటూ వైసిపిని పూర్తిస్థాయి లో బలోపేతం చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చే విధంగా పనిచేస్తానని గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భం గా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలకే కూటమి ప్రభుత్వం పని అయిపోయిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చంద్రబాబు ప్రజాగ్రహానికి లోనయ్యాడని తెలుగుదేశం పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వస్తేనే మళ్లీ మంచి రోజులు వస్తాయని ప్రజలు నమ్ముతున్నారన్నారు. ఈ రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే ప్రజల కష్టాలు తీరుతాయన్న ఆకాంక్ష ప్రజల్లో బలంగా వినిపిస్తుందన్నారు. పార్టీకి కష్ట కాలంలో సేవలందించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరిని జగన్మోహన్ రెడ్డి వారి సేవలను ప్రత్యేకంగా గుర్తు పెట్టుకొనున్నారని తెలిపారు. ఈ రాష్ట్రంలో మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదే అధికారమని, జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని ఎలాంటి కష్టం వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు. 14వ డివిజన్ ఇన్‌చార్జ్‌గా డివిజన్ నాయకులు, ప్రజల అభీష్టం మేరకు గిరిధర్‌రెడ్డిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. డివిజన్‌లో గిరిధర్ రెడ్డి ఉత్సాహంగా పనిచేసి పార్టీని ప్రతి గడపకు చేరవేస్తారన్న నమ్మకం తనకు ఉందన్నారు. డివిజన్లో ప్రతి ఒక్కరూ గిరిధర్ రెడ్డికి సహాయ, సహకారాలు అందించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, వైసిపి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిక్, మాజీ ఏఎంసి చైర్మన్ పేర్నెటి కోటేశ్వర రెడ్డి వైసిపి నాయకులు లోకిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, సగిలి జయరామి రెడ్డి, కె.ప్రసాద్ రెడ్డి, బిజీ వేముల పిచ్చిరెడ్డి, ఎం.దశరధరామిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, తిరుపాల్ రెడ్డి శంకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, అశోక్, శ్రీనివాసరెడ్డి, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రంగనాథుని రథోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వేంచేసి ఉన్న శ్రీ తలపాలి రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల లో భాగంగా నేడు మేల తాళాలు, కేరళ బ్యాండు తప్పట్లతో, నృత్యాలతో అత్యంత వైభవంగా రంగనాథుని రథోత్సవం నిర్వహించారు. ఈ వేడుకను చూడడానికి భక్తులు అశేషంగా వేంచేసి స్వామివారి రథోత్సవంలో పాల్గొని స్వామివారి రథమును లాగారు. దేవస్థానం వారు దారి పొడవునా భక్తులకు ఏటువంటి ఇబ్బంది కలుగకుండా అన్నీ సౌకర్యాలు కల్పించినారు. రంగనాథ స్వామి భక్తులు దారి పొడవునా భక్తులకు మంచినీరు, మజ్జిగను, ప్రసాదాలు అందించారు. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడంలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి, చైర్మన్, ధర్మకర్తల మండలి, దేవస్థానం సిబ్బంది చాలా కృషి చేశారు. స్వామివారి రథంకు దేవస్థానం వారు పుష్పాలంకరణతో చాలా గొప్పగా అలంకరిం చారు. ఈ రథోత్సవ కార్యక్రమంకు ఉభయ కర్తలగా కీర్తిశేషులు అయితా సుబ్బారావు ధర్మపత్ని పద్మావతమ్మ తరపున దేవస్థానం వారు నిర్వహించారు. స్వామి అమ్మవార్ల పుష్పాలం కరణకు ఉభయకర్తలుగా కొండ్రెడ్డి రంగారెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, ఇందిరా ప్రియదర్శిని దంపతులు వ్యవహరించారు.

## ఇండియా బెస్ట్ సర్ సివి రామన్ అవార్డు ప్రధానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** జ్యోతిష శిరోమణిగా పేరు గడించిన ముత్తు కూరుకు చెందిన జ్యోతిషరత్న డాక్టర్ జీవీబీ మురళీకృష్ణకు జ్యోతిష శాస్త్రం నందు ఇండియా బెస్ట్ సర్ సివి రామన్ అవార్డు తీసుకున్నారు. ఆదివారం ఆయన అవార్డు పొందారు. అవార్డుతోపాటు జ్యోతిష సేవారత్న పురస్కా రం కూడా అందుకున్నారు. సికింద్రాబాద్ కేంద్రంగా హరిహర కళాభవన్ నందు జరిగిన ఉగాది పురస్కారాల్లో సర్ సివి రామన్ అకాడమీ హైదరా బాదు వారు ఈ అవార్డు ప్రధానం చేశారు. ప్రఖ్యాత జ్యోతిష పండితులు వైవి శాస్త్రి, సినీ ప్రముఖులు కోటేశ్వరరావు సంయుక్తంగా వారి చేతుల మీదుగా ప్రధానం చేశారు. జ్యోతిష శాస్త్రంలో అందిస్తున్న సేవలు, సామా జిక మాధ్యమాల ద్వారా జ్యోతిష సందేహాలను నివృత్తి చేస్తూ రాణి స్తున్నం దుకు అవార్డు ఇచ్చారు. సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.

### శ్రీ కోదండరామస్వామిని దర్శించుకున్న..

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఇస్కపాలెంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భక్తి శ్రద్ధలతో సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఆయన శ్రీ కోదండరామ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ.. కోదండరాముడి కృపతో ప్రజలం దరూ సంతోషంగా, సుభిక్షంగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయన ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజాప్రతి నిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకి ఘన నివాళి : ఎమ్మెల్సీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నెల్లూరు రాంజీ నగర్ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను నాయకులతో కలిసి గుర్తు చేసుకున్నారు. పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు.

## రంగనాయకుల స్వామి రథోత్సవం



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** శ్రీ తల్ప గిరి రంగనాథ స్వామి రథోత్సవంలో నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ఆదివారం పాల్గొన్నారు. అనంతరం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్యతో కలిసి పారిశుధ్య పనులను పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా చలివేంద్రాల వద్ద సింగిల్ యూస్ ప్లాస్టిక్ డిస్పోజబుల్ గ్లాసులను తొలగించి వాటి స్థానంలో స్టీల్ క్లాసులు, రీయూసేబుల్ గ్లాసుల ద్వారా చలివేంద్రాల వద్ద పానీయాలు సరఫరా చేయనున్నట్లు అవగాహన కల్పించి అలాగే చర్యలు తీసుకున్నారు.

## పొట్టి శ్రీరాములుకి ఘన నివాళి : కమీషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నగరంలోని ఆత్మకూర్ బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహంకు పూల మాలలు వేసి ఆదివారం నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.సూర్యతేజ ఘనంగా నివాళులు అర్పించారు.

## ముగిసిన బ్రహ్మోత్సవాలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కొండ బిట్రగుంట ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల చివరి రోజు పుష్పయాగం, ఏకాంత సేవా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వారి సభ్యులతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఆఖరి రోజున స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, స్వామివారి ఆశీస్సులతో ప్రజల సుఖశాంతులతో జీవించాలని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థిస్తున్నామన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆఖరి రోజు కావడంతో జబర్దస్త్ టీంతో మ్యూజికల్ నైట్ నిర్వహించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భగవద్గీతపై ప్రచారం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని యాదవవీధిలో త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక వారి ఆధ్వర్యంలో దుత్తలూరు కమిటీ సభ్యులు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాబోయే ఉగాది పర్వదినం యొక్క విశిష్టతను ప్రజలకు శాస్త్రోక్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ప్రసాద్, సభ్యులు సుధాకర్, వెంకటేశ్వరరెడ్డి, ప్రేమకు మార్, సంతోష్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములు.. దళితులకే ఇవ్వాలి

**సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పందింటిసుబ్బయ్య**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం కొరుకుటూరు గ్రామంలో 1993 సంవత్సరంలో 23 మంది దళితులకు ఇచ్చిన భూములకు సంబంధించి అగ్రవర్ణాలు అక్రమంగా సాగు చేస్తున్నారని ఈ భూములను దళితులకే ఇవ్వాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య మాదిగ డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ 1993 వ సంవత్సరంలో 25 ఎకరాల భూమిని పట్టాల రూపంలో ఇచ్చారని కానీ ఇవి అప్పటి నుంచి నిరుపయోగంగా ఉన్నాయన్నారు. గత కొంతకాలం నుంచి అగ్రవర్ణాలు ఈ భూముల్లో ప్రవేశించి ఫిల్టర్ మోటర్ల ద్వారా సాగు చేసుకుంటున్నారని దళితుల భూముల్లోకి ఇతరులు ఎలా వస్తారని ప్రశ్నించారు. తమ తప్పు ఎక్కడ బయటపడుతుందన్న సాకుతో స్మశాన వాటికకు సంబంధించి ఎస్టీలకు, మాదిగలకు మధ్య వివాదాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గతంలో ఎమ్మార్వో సుబ్బయ్య ఎస్టీలకు అర ఎకరా స్థలాన్ని కేటాయించారని దానికి కూడా తమ పట్టా స్థలాలను ఇచ్చేందుకు మాదిగల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ మాజీ నేత కుడుముల సుబ్బారావు, పలిగిలి చిన్నయ్య, డానియల్, కొవ్వారపు నాగేశ్వరరావు, నాగార్జున పలువురు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆనం విజయ్ కుమార్ రెడ్డి నీ గత చరిత్ర గుర్తుచేసుకో



- బొబ్బల స్వేచ్ఛగా తిరుగుతున్నాడంటే.. రూరల్ ఎమ్మెల్యే చలువేలి
- తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వాస్తవాలు తెలుసుకోకుండా ఆనం విజయ్ కుమార్ రెడ్డి ప్రతిదానికి రాజకీయ రంగు పులమాలని ప్రయత్నిస్తున్నారని విజయ్ కుమార్ రెడ్డి నీ గత చరిత్ర గుర్తు చేసుకోవాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే పైన వారి కుటుంబ సభ్యులమైన నీచమైన రాజకీయ పోస్టింగులు పెట్టిన కూడా సహనంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి వ్యవహరించడం వల్లే బొబ్బల నేడు స్వేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన తప్ప నెల్లూరు రూరల్ లో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దూరమన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయితే దౌర్జన్యాలు, స్థలాలు ఆక్రమించవచ్చా... ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేయవచ్చా అంటూ ప్రశ్నించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఉప్పునుంచో రియల్ ఎస్టేట్ పెట్టుబడులు పెట్టి వ్యాపారం చేస్తున్నారని ఆయన నెల్లూరులో ఇల్లు కట్టుకుంటే ఏం తప్పు అన్నారు. ఆమె విజయ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కాదని కేవలం రూరల్ మండల ఇన్చార్జిగా మాత్రమే ఉంటూ 450 అంకణాలలో ఇల్లు కట్టుకోలేదా అంటూ ప్రశ్నించారు. ఆనం వివేకానంద రెడ్డి ఎమ్మెల్యేగా విజయ్ కుమార్ రెడ్డి ధనదాహానికి ములుముడి, మట్టెంపాడులో మర్డర్లు కూడా జరిగాయన్నారు. ఇలాంటి వ్యక్తులు ఎమ్మెల్యే పై విమర్శలు చేయటం సిగ్గుచేటన్నారు. ప్రతి దానిని రాజకీయం చేయాలనుకునే ఆనం విజయ్ కుమార్ రెడ్డి ఇకనైనా పంథా మార్చుకోవాలని హితవు పలికారు. వైసిపి కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ నిరుద్యోగుల నుంచి డబ్బులు దండుకొని దానిని సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# ఉద్యోగాల పేరుతో బొబ్బల తీసుకున్న నగదు మాకు తిరిగి ఇవ్వాలి

**రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ప్రమాణం చేసేందుకు మేము సిద్ధం.. నువ్వు సిద్ధమా**

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** తమకు పర్మినెంట్ లైన్మెన్ ఉద్యోగాలు ఇప్పిస్తామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస యాదవ్ తమ నుంచి తీసుకున్న 11.50 లక్షల రూపాయలు తమకు తిరిగి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు సరస్వతి నగర్‌లోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ తమ నుంచి రూ. 11:30 లక్షల నగదు తీసుకున్నారని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తాము పర్మినెంట్ ఉద్యోగాల కోసం బొబ్బలకు ఇచ్చిన నగదు గురించి మీడియా సమావేశంలో అడిగితే బొబ్బల శ్రీనివాస యాదవ్ రాజకీయంగా ఎమ్మెల్యే పై ఆయన తమ్ముడు పై విమర్శలు చేయడం తగదన్నారు. తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బాగా లేవని తాము పర్మినెంట్ ఉద్యోగాల పేరుతో బొబ్బల తీసుకున్న నగదుకు సంబంధించి పోలీస్ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.



# అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించిన బీజేపీ నేతలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ మార్చడం ఆయన అవమానించడమే పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా మూలాపేటలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి బిజెపి నేత మిడతల రమేష్ పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అమరజీవి ప్రాణ త్యాగం వల్లనే తెలుగు రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడింది. తెలుగువారి ఆత్మగౌరవం ప్రపంచానికి పరిచయమైంది. దేశంలో నిరవధిక నిరాహార దీక్షతో ప్రాణ త్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు మాత్రమే. తెలుగు ప్రజల కోసం ఆయన చేసిన త్యాగానికి గుర్తుగా హైదరాబాదులో తెలుగు యూనివర్సిటీని శ్రీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీగా నామకరణం చేశారు. తెలంగాణలో అధికారంలో ఉన్న రేవంత్ కాంగ్రెస్ సర్కార్ తెలుగు యూనివర్సిటీ పేరు ను సురవరం సుధాకర్ రెడ్డి తెలుగు యూనివర్సిటీగా మార్చడం ను ఖండిస్తున్నాము. శ్రీ పొట్టి శ్రీరాములు అవమానించి కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని బయటపెట్టింది. ఉభయ రాష్ట్రాల్లోని ఆర్యవైశ్యులు అమరజీవి పేరుని మార్చడం పట్ల అభ్యంతర వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ఆంధ్ర తెలుగు ప్రజలను వేర్వేరుగా చూడ్డానికి కాంగ్రెస్ పార్టీ పేరు ను మార్చి ఆయనను అవమానించింది తప్పును సరిదిద్దుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుంది అన్నారు. కార్యక్రమంలో సిహెచ్ పద్మావతి, నాగలక్ష్మి, మనోశ్రావ్య, ఏవి సుబ్బయ్య, సరస్వతి, లక్ష్మణరావులు పాల్గొన్నారు.